శ్రీ రస్తు.

ప్రహ్లాదచరిత్రము.

హరికథ

విజయనగర మహాస్వామ్యాస్థాన [illegible]

గానవిద్యా విశారదులును నగు

బ్రహ్మశ్రీ ఆజ్జాడ ఆదిభట్ల నారాయణదాసుగారిచే

రచియింపబడినది.

ప్రకటనకర్త:

కురుకూరి సుబ్బారావు

సరస్వతీబుక్కుడిపో,

బెజవాడ, కృష్ణాజిల్లా.

రెండవకూర్పు 1000.

బెజవాడ వాణీముద్రాక్షరశాలయందు

ముద్రింపబడినది.

— శ్రీ శ్రీ —

1939.

వెల రు. 0—8—0.

ప్రకటన

1929 సం॥ రం ఆగస్టు 23 తేదీన బ్రహ్మశ్రీ మదజ్జాడాదిభట్ల నారాయణదాసుగారిచే రచియింపఁబడిన

హరికథలు.

1 జానకీశపథము. 2 రుక్మిణీకల్యాణము. 3 మార్కండేయచరిత్ర 4 హరిశ్చంద్రోపాఖ్యానము. 5 అంబరీష చరిత్ర. 6 భీష్మచరిత్రము. 7 ప్రహ్లాదచరిత్ర. 8 గజేంద్రమోక్షణము. యీ ఎనిమిది పుస్తకములు సదరు గ్రంధకర్తగారివద్ద పై తారీఖున మేము కాపీరైటుపొంది కాపీరైటు యాక్టుప్రకారం దస్తావేజు వ్రాయించుకుని రిజష్టరీచేయించు కున్నాము. యీ పుస్తకములు ఇండియా కాపీరైటుచేతను పరకీయమైన కాపీరైటుచేతను సురక్షితమైయున్నవి. మాఉత్తర్వు లేనిదే యెవరైనను ఇందులో ఒకభాగముగాని సంపూర్ణభాగముగాని ఇందులోని భావములుగాని కీర్తనలుగాని యీపుస్తకములు భాషాంతరీకరించి క్రయమునకు యిచ్చుటకుగాని యెవరికిన్ని హక్కులేదు. యీపుస్తకములను యేమాత్రము కాపీ చేసినయెడలను కాపీరైట్లను నుల్లంఘించినట్లగును. అట్టివారు మేము జరపబోవు సివిల్ క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు.

-8—29.

ఇట్లు,
కాపీరైట్లు హక్కుదారుడు,
కొరుకూరి సుబ్బారావు,
సరస్వతీబుక్కు డిపో,
బెజవాడ.

శ్రీ రామ

ప్రహ్లాదచరిత్రము.

శా. త్రైలోక్యంబులు పుట్టునిల్పు మరియంతంబందు నీచేతనే।
నాళీకప్రియ తేజభాస్కర జగన్నాథా సదారోగ్యతన్।
వాలాయంబు శ్రితాళికిన్ సలుపు దైవంబౌమదిన్ గొల్చెదన్।
లీల న్నీయవతార మాయరసవల్లిన్ సూర్యనారాయణా॥

గీ. కడుమరాచారవంశుఁడఁ గాన నేను
నిష్ఠతో నీవ్రతము సేయ నేర నిన్ను
వక్ష్యమాణంబునకు కృతిపతి గొనఁ దగు
కరుణ నంగీకరించు మో కమలమిత్ర॥

శుద్ధసావేరి- మిశ్రగతి.

ప॥ అరసవల్లి సూర్యనారాయణా-ఆర్త-పోషణా-వేదపారాయణా॥

అనుపల్లవి॥ స్ఫురజ్జగద్దీప త్రి-మూర్తి-స్వరూప। సరసిజమిత్ర- భాసుర లోకనేత్ర॥

చి॥ పరమపురుషా పరంధామ - ప్రతిదిన ప్రత్యక్ష దేవత। నిరత సంశ్రిత సౌఖ్యదాయక - నిఖిల చరాచరాధినాయక॥ అర॥

చరణం. ౧ సతతోషాపద్మినీ- ఛాయావిహార - సత్యా నాంధ్రకారాంధ-జనమందారా। అతులకల్యాణగుణాకరదినకర - అప్రమేయ యోగ్యానందమూలా। వితతసంసారాబ్ధినౌకా - ప్రీకవిర్ధహా నిమగ్న లోకా। నతవిలోలా పతితపావన - నారాయణదాసావన॥ అ॥

కాంభోజి - చతురశ్రగతి.

ప॥ గణనాయకా విఘ్నము సేయకు రా—

అ॥ ఫణిపతిభూషా - భక్తసంతోషా । ప్రతిపూజలుగొందు రా వినాయక॥గ॥

౧ కసికరమునను - కావ్యము వ్రాయుచు - గొనసాగించుము రా - వినాయక । మునుమునుగనీకు - మ్రొక్కుకున్న నే - వనినెవరదురా॥గ॥

గీ॥ కుడుములుండ్రాళ్లు మొక్కజొన్న పజ్జవేల్ప
... మునకు ... దమువాల్ప
మూడుకనుల ... మొదటివార
లోపమొందక ... వార॥

వసంత-చతురశ్రగతి.

ప॥ బ్రోవుమా సర్వరాణి నిను - భావింతునే నీలవేణి - సుశ్రోణి॥

అ॥ గీర్వాణి విజితదర్పణి - కీర్తనీయ మృదుపాణి ఓవాణి॥ బ్రో॥

౧ నీచెల్మితో సరిమెచ్చ - నిఖిలలోకములందు వెదకినసున్న నీచెట్ట బట్టుము నమ్మి - నాచెంత బ్రోవ్వ మొకసారి నీకడకన్ను॥ బ్రో॥

౨ వినగనీవేకాంత శ్రావ్యము - కొనసాగించుము నాకావ్యము । ననబోణి శోకవిదూరలిని - నారాయణదాసపాలిని॥ బ్రో॥

క॥ నీవేషమాషము ...
భావింపగ జగమునందున బ్రస్తుతిబొందన్
గావున మతిమది ...
నోవాణీ కరుణజూపుమో పూబోణీ॥

గీ॥ పూర్వకవులందరును మనపూజ్యులందు
భాగవతులయి పోతన ... కముగను
... కృతులొనర్చు ... సంస్కృతమున జయ
... దేవుని బోతకం ౨ తెలిసి యెంతు॥

---

౧ గీతగోవిందకారుడు.

౨ శ్రీమదాంధ్రభాగవతకారుడు.

హరికథ.

సీ॥ పూర్వప్రబంధము పోలికకై చచ్చిన
యాగనంటించెడు హీనుడొకడు
ప్రౌఢకల్పనలని పన్ని తనకు దాని
యర్థంబెరుగలేని వ్యర్థుడొకడు
కృతిని నిఘంటువు వెతకి ముదురు
తాటికుంజనలెన్నేయు మూర్ఖుడొకడు
నేటతెల్లంబని తెన్గుబాసకు బట్ట
తెరచిచూపించెడి దేబెయొకడు

గీ॥ కలివశంబున శారదకలుషమయ్యె
బిదపకాలంబున దలంపు పిచ్చియయ్యె
అచ్చు చవకయ్యె మూఢులు మెచ్చుటయ్యె
నహహా యెందుకు కవులైరి యాధునికులు.

సీ॥ ఘనశంఖమో యన కంఠంబు పూరించి
మేలుగా శ్రుతిలోన మేళవించి
నియమము తప్పక నయ ఘనంబుల
బెక్కు రాగభేదంబుల రక్తిసలిపి
బంతు లెగిర్చిన పగిది గాలజ్ఞశక జాతి
మూర్ఛనలొప్ప స్వరము బాడి
చక్కని నృత్యముల్ సత్వరసానుకూ
లంబుగ నభినయనంబు జేసి

స్వకృత మృదుయక్షగాన ప్రబంధ సరణి
వివిధ దేశంబులన్ బిన్నపెద్దలు గల
బలు సభల హరిభక్తి నుపన్యసింప
లేని సంగీతకవితాభిమాన మేల.

క॥ అని యిష్టదేవతా ప్రా
ర్థనముల్ సత్కృతి బహూకరణముల్ గుకవి
ధ్వనిమాత్ర నిరసనము సే
సి నవీనాను ప్రబంధశేముషి నుండన్.

గీ॥ వేడ్క నానేస్తుడగు బొడ్డు వెంకటేశ
మనెడు విదురుని బోలిన యంఘ్రిజుండు
విజయనగరనివాసుండు వినయమొప్ప
మ్రొక్కి నాతోడ బలికె దానొక్కనాడు.

సీ॥ సంస్కృతంబున కృష్ణజననము తెనుగున
నంబరీషచరిత్ర మంగజేంద్ర
మోక్షణమ్ము ధృవభూపతిచరిత
మార్కండేయు చరితము మనసుదీర
సత్యహరిశ్చంద్ర చారిత్రమ్ము రుక్మి
ణీపరిణయములు నేర్పు మెరయ
గాన ప్రబంధముల్ గావించి హరికథా
రూపకోపన్యాస రూఢిమీరి
భళిర నీవలె పండిత పామరులను
బెక్కుదేశంబులను రక్తి జొక్కజేసి
గాన కవితాప్రతిభ జూపు ఘనుడుగలడె
తథ్యధుర్య నారాయణ దాసవర్య.

గీ॥ పద్యకావ్యమనందగు బాటసారి
గరిమ సారంగధర నాటకంబు మొదలు
గాగ నెన్నియో చెప్పితో గ్రంథములను
మరియు ప్రహ్లాదచరితము మరువనేల.

క॥ అని జ్ఞాపకంబు తెచ్చిన
యనుంగు చెలికాని బుద్ధి కౌరా యని గొ
బ్బున ప్రహ్లాదుచరిత్రము
వినుపించెద నిటుల చిన్నపెద్దల కెల్లన్.

హంసధ్వని - చతురశ్రగతి.

వ॥ వినుడీ ప్రహ్లాదుని - చరితము మీ - వీనులవిందుగను - ముందు
గను॥ వి॥

అ॥ మును పాకవ.కా - క్షుని జంపిన క్రోధమున । వనజాక్షునిపై -
వైరము బూనె - హిరణ్యాకశిపుండు॥ వి॥
౧ ఒకనాడా జగజెట్టి చె - లగి పే - రోలగమందున - దుఃఖమున ।
ప్రకటాసురమంత్రులతో ననియెఁ । బరితాపము కోపముమీరఁగ
నిటు॥ వి॥

౧ సింహేంద్రమధ్యమ - త్రిపుట.

ప॥ ఎంతఘోరపు వార్త విన్నఁడె - నేమిసేతు మంత్రులార॥ యెం॥
అ॥ వింతపందిగవచ్చి విష్ణుం - డంతమొందించెనట నాతమ్ముని॥ నెం॥
ఎ॥ చింతాంబుధి లోపలమునిగి - జీవించుటెటు నాతల్లిదితి । పంతగించి
యాహరిపై నే - బగసాధించుకొనక మానుదునా॥ యెం॥
౧ పదునెనిమిది యేండ్లవాడు - బాలుడు నాసోదరుండు భర్మాక్షుడు
శౌర్యధనుడు శత్రుభీకరుడు । కదసిపెఁ గదతోన - కదనమ్మునకు
బూన - నెదిరింపగా దరమాన - యీశ్వరునికైన । పదపడి సిగ్గుఁ
బోడుల్చి - పాడుపందివేషముదాల్చి । తుదకిట్లు జేసెనంట - తోయ
జాక్షుడింత దొంగబంట॥ యెం॥

సీ॥ నీలికొండఁ బోలు నెమ్మేన దొగరుడు
ప్పటి సంజకెంజాయ పగిదిమెరయ
స్వప్రతాపానలజ్వాల లనంగ నొ
దలమీరి పల్లజడలు వెలుంగ
నఖిల జగజ్జయ ప్రాప్తకీర్త్యంకు
రాకారత నెలవంక కోరలలర
నోలి ముప్పిరిగొన్న యుక్కు-దూలమ్ము
లనదగు చేతుల బెద్దగదచెలంగ
ధరణియెమగ్గుల కదర నమరులుబెదర
దిక్కులఁ గెల్చి వచ్చెద దీవనలిడు
మన్న । యువి నాకు మ్రొక్కి స్వర్ణాక్షు డేగె
ననుజుని న్మళ్ళిగన నోచనైతి నకట.

మ॥ జలజాక్షుం గడతేర్చకున్న నిది మీ మానంబా తపంబా యని ని
శ్చలభక్తిన్ వనజాసనుం దనిపి యిష్టంబంది నేవత్తు మీ
రలు దేవేంద్రుడు చేరకుండ నగరిన్ రక్షించుడీ యంచు శౌ
ర్య రసావేశముతో హిరణ్యకశిపుం డంతస్వనిన్ బొందగన్॥

మంజగతి - భైరవి.

౧ జగజెట్టియు సకలమాయా విదుం - డగు హిరణ్యకశిపుండు
నగరము విడచిన నందుజూచుకొని - పగబట్టి సురేశుండు।
౨ త్వరితంబుగ జనిమాయారూపున - హిరణ్యకశిపుని యాలిన్। బ
రమ పతివ్రతామణి న్నిద్దుర - బరగు నిండు చూలాలిన్।
3 బాపమవక చెరబట్టి స్వర్గమున - కై పోవగ నడుమంతన్। ఆపె
మేల్కాని తనయవస్థన్ గని - యప్పుడిటు లేడిచె వింతన్॥

శుభపంథువరాళి—మిశ్రగతి.

ప॥ ప్రాణనాథరో - రాక్షసేశ్వరా నన్ను - రక్షించుటకు వేగరారా।
అ॥ హీనుడొకడు న- న్నిట్లో చెరబట్టి - యేగుచుండె జూడవేర ॥ప్రా॥
౧ నిదురించుచున్నట్టి - నిండు చూలాలనన్ను - నీచుండు కొంపోవనేల।
కదసి యీదుష్టుని - ఖండించి త్వరగాన - గాచి చేకొనుము
యీవేళ ॥ప్రా॥
౨ అయ్యయ్యో నామొర। యాలించుటకు నొక్క - డైన వేలుపుగా
నరాడా। చయ్యన నను బట్టి - సాగుచు మాంగా కాని - జంపుమా
జగజెట్టి కాడా ॥ప్రా॥
సీ॥ ఓరిపాపాత్ముడా యోదొంగవాడ నీ
కేమిలాభము రన న్నేడిపింప,
నం జర గొనిపోకు నానగలన్నియు
నీకు నేనిచ్చెద నిజము వినుము
నిండుచూలాలను నే బతివ్రతను నా
కాంతుడ కాంచనకశిపుడు జుమ

మరిగొన్ని ధినములు మనదలంచెద వేని
వేగమే నన్నిప్పుడు విడిచిపొమ్ము
అకట విధికికరుణరవంత యినలేద
పెంపుతోడుత నామొరాలింపరాద
శావరేకొండలార వృక్షంబులార
సూర్యుడా యాకసమ భూమి చుక్కలార॥

క॥ అప్పుడు నారదముని య
చ్చొప్పున కడ్డంబువచ్చి సురనాథునితో
నొప్పారునీతివాక్కుల
జప్పున ననె నప్పొలంతి సంతస మొందన్॥

3 సరసాంగి— చతురశ్రగతి.

ప॥ ఓసురనాథా నీకిటుతగునా విను॥మో॥
అ॥ ఈసుదతీమణి సాధ్వినుమా। వినుమో॥
చ॥ ఆసతోడ బురిజొచ్చిమాయివై - యీసరోజముఖినిందుగర్భితో
నిగాసి బెట్టి యిట్లీవుగైకొనగ । మోసమవును వినువ్రము కూడ
దిటుల॥నో॥

౧ హాతెలిసెన్న్న కోరికెతెరగద్దిమా॥ యూహా॥
ఈతరుణీసుతు జంపుటకై । నీతిశాలి హరిభక్తుడున్నను - స్నిమల
లాత్ముడును దీర్ఘజీవియును । యీతలోదరికి బుట్టునర్భకుడు -
నీవునెల్ల జగములు సంతసిలగ॥ నో॥

ఉ॥ పంతముతోడ నీవయిని బాముపలెన్నగ బట్టుసుమ్ము దు
ర్దాంతుడు లోకకంటకుడు దానవభర్త నిజంబుగా మహా
శాంతుడు విష్ణుభక్తుడును సన్నుత శీలుడు బుట్టుదీని కీ
యింతి కతంబు నీ హితముకై యని నారదుడిట్లు సెప్పినన్॥
గీ॥ అప్పుడు దేవేంద్రుడు నమ్మంచిదనుచు గనక
కశిపుభార్యను విడనాడి కడుముదమున.

నాకపురికేగెనంతట నారదుండు
జనియె దనయాశ్రమమున కా సాధ్వితోడ॥

క॥ సృష్టిస్థితిలయ కారణ
యిష్టాలోకప్రదా మహేశ్వర సకలా
రిష్టాప హారణకరుణా
వష్టబ్ధాదార్ద్ర యరసవల్లీ సూర్యా॥

మాలిని॥ నతమిథున సుసంతాన ప్రదాన ప్రకాశా
ముకసముదిత మార్గా వ్యాప్తసత్పద్మకోశా
సతతభువనబంధూ సర్వలోకప్రణాశా
క్రతుహవిరనుభోక్తా కర్మసాక్షీదినేశా॥

గీ॥ అవధరింపుము వేయిదివ్యాబ్దములను
ఘోరతపమాచరించి తాగోరుకొన్న
వరముల బ్రహ్మచే బొందిమరలి వచ్చి
హేమకశిపుండు మంత్రులకిట్టులనియె॥

౨ నాటకప్రియ — రూపకము.

ప॥ మీకింత సేమమా! నాకోర్కె దీరవచ్చితి॥ మీ॥

అ॥ నాకుమించిలోకములను । నాథుడెవ్వాడింక లేడు । వైకుంఠునిజంపెదనింక । నిక్కంబిక॥ మీ॥

చ॥ నాకములో భువిలోనే- లోకములోనైననమ్మరి । నాకుబ్రహ్మసృష్టిచేత నాశమే లేదహహా॥ యం॥

౧ నరులచేతనైన గి - న్నరులచేతనైన వానరులచేత సురలచేత - నాగ
నభశ్చరులచే । నిరతము స్థలచరజలచర - నిఖిలజీవకోటి చేత । మరి
శస్త్రాస్త్రములజావ - మాపున్నవలు న్నిజముగ॥ న॥

గీ॥ అజుడు నేకోరిన వరంబులన్నియిచ్చె
నెల్లజగముల నాకిక నెదురు లేదు
మగల కృతకృత్యుడనటంచు మిన్నుముట్టు
స్వర్ణకశిపునకు మంత్రి సంఘమనియె॥

౫ గౌరీమనోహరి - చతురస్రగతి.

ప॥ అకటా యేమి చెప్పుదుమయ్యా । యధిపామాకునోరాడ॥ ద॥
అ॥ అకలంకగుణా - యమ్యోనీగృహిణి । యగుపడదదే - మమ్యోనో తెలియ॥ మ॥
చ॥ ఇకనేమి చెప్పగల గెదమః పోతు - టీగ కైన జొరశక్యము కాని । ప్రకటదనుజ పాలితాంతఃపురము - పరికింపనే మెు శూన్యమయ్యె॥ న॥

గీ॥ పదిదినములయ్యెగాన మప్పరమసాధ్వి
యేమియయ్యెనో రక్కనులెల్లదెసల
వెదకుచున్నారు కలవార్త వినికిలేదు
అకట యికనేటిసేమమో యసురవర్య॥

గీ॥ ఇట్లుమంత్రులు జెప్పగ నేపుదరిగి
రోత్తవడి హేమకశిపుడు తత్తరిల్లి
వేడినిట్టూర్పు నిగుడించి వెదకికొరకు
నుడదనీరయి యిట్టునడరజొచ్చె॥

౬ రామప్రియ - చతురస్రగతి.

ప॥ ఏమైతివో ప్రాణేశ్వరిసీ॥ వే॥
అ॥ నామనోహారిణి । నన్నొంటిగచేసి॥ యే॥
చ॥ నేమగిగననానిను దీయని- నీనుడివిననా । కామినీమణీ పూర్ణగర్భిణివి - గదే పాడువిధియెంతజేసె॥ నే॥
౧ ఈవు లేనివార్త - శెలెపైచునీథర్త । యేవిధానబోతి - వేటుల మాయమైతి । దేవిపక్కవే నీవాతెర - తేనెజిక్కవే । రావదేమిత్వరగనీకొరకునీ - ప్రాణనాథుడిటు లెదురుచూడ॥ నే॥
వ॥ అకటా యో భువనైక సుందరి యో హా ప్రాణేశ్వరీనిన్నుగానక నే నొక్కక్షణంబునిల్వగలనా నన్నాసి నీవొర్వకింతకు వైరాగ్యముపూని బ్రహ్మమున లీనంబైతివో లేక వంచకుడై మాయమున చేతనో హరినినున్నాద్ధ్వమ రేమైతివో॥

గీ॥ స్వర్ణకశిపుడిట్లు జాలినిఁ గుందఁగ
గగనగమన మొప్పఁగా ముదమున
దనుజనాథు దేవిఁగొని నారదుఁడు వచ్చి
మెఱుపుతోడి వెల్ల మేఘము వలె॥

గీ॥ పుట్టు తనయుని జంపనీపోలతి సమర
భర్తఁ గొనిపోవ నేనడ్డుపడి వదిల్చి
యింతకాలము నీసాధ్వి నేనుగాతు
నేనఁగ దనుజుఁడు మునితోడ ననియె నిట్లు॥

చారుకేసి - త్రిపుట.

ప॥ తెలిసెనే యీమోసకారి - దేవేంద్రుడు చేసిన పనియిదా॥ తె॥

అ॥ సుతగను కొమరునిన్ జంపఁగ - నెట్టుకొనియె నదెంత ద్రోహియో। తె॥

మి॥ పులిమీసములు పెరుకునట్లు - శలభమగ్గిలో బడునట్లు । బలుతాచు
నొద్దిడునట్లు - నలిపెగీను నాకాయధముండు॥ తె॥

౧ నేటితో స్వర్గము పనిసరి ॥ నిఖిలదేవతల పనిసరి । మీటిదిక్పాలుల
నేలఁగల్పెద - మేరువకు దలక్రిందుసల్పెద । సాటియెవరు నాకీజగముల
నేటికికజాలము సేసెద । చాటించుచు నాజయభేరి - మేటిబ్రహ్మాండ
మెల్ల పగులగా॥ తె॥

మ॥ భళిరా యెంతటి గుండెదీసిన పని న్వాకారి పాపాత్ముఁడై
నలిపెన్నారద యాత్మబంధుఁడవు నాచర్మంబు నీపాదర
క్షలుగావించిన యైన నీ ఋణము నాశక్యంబె తీర్పంగనం
చోలయ్యన్మ్రొక్కిన సంతసిల్లి చనియె న్వృద్ధాశ్రమం డంతటన్॥

మ॥ గులికన్వోయిన ప్రాణముల్మరల గైగొన్నట్లు మానీంద్రుచే
గలికిన్ బొంది విమోదవారినిధి మగ్నంబైన డెందంబుతో
జెలియన్నాయిఁగ గోటలోనిడి సునాసీరాది దిక్పాలురం
జలితోఁగప్పముగట్ట జేసినరి రక్షస్వామి యేతేరఁగన్॥

ద్వి॥ అంతగొన్నాళ్ల కాయసురేశు కాంత
సంతతసకల సజ్జనసుతస్వాంత

౨ గరితవేయేఁడులు గర్భమ్మువోసి
చిరుతని గనెన్లు చింతలుబాసి
౩ స్వర్ణకశిపుఁడును జాలమిన్నందె
ఘూర్ణమోదము జగములకును బొందె
౪ అరిగి శుక్రాచార్యు డబ్బాలుగాంచి
పరగనాతని పేరు ప్రహ్లాదుడనియె
౫ బిడ్డడు నానాట బెరుగుచునుండె
జడ్డివేల్పుల నోము సంపదపండె॥

౮ కీరవాణి— త్రిపుట.

ప॥ గణింపగ బ్రహ్లాదుని । ఫణీంద్రునికైన శక్యమా।
అ॥ గుణాకరుడౌ బాలుని ను - గుణంబులనేకములుగలవు॥ గ॥
చ॥ వినయంబున బెద్దలగాంచు । గనికరమున దీనుల బెంచు । నన
యంబు నిగర్వతమించు - నన్యకాంత దల్లిగనెంచు॥ గ॥
౧ కలనైన నవ్వులకునైన । గల్లనబ్కుట క్కొల్లడు।
కులవయో సౌందర్య బలవి । ద్యలనుగల్గియు ద్రుళ్ళడు । పలుమరు
సాధులతోఁగూడు - వ్యసనంబులకు న్దానోడు । వెలయంగా విష్ణుని
బాడు - వెర్రియొ త్తినటులనాడు॥ గ॥
సీ॥ ఇతరులమనసునొప్పించఁడే కరు
ణావిశిష్టుఁడు తనకెంత చెల్లియైన
జోద్యమునకు నయ్యజూడఁడే ధృతిశాలి
పరకాంత దానెంత సరసుడైన
నఖిలజనంబుల కడకువ జూపు నే
విజ్ఞానితాదార బిడ్డడైన
దెలియని యట్టుల దిరుగు నేతత్త్వవి
స్ఫూర్తి తా సర్వజ్ఞమూర్తియైన
వ్యసనముల కెనుర్ చుక్క సత్యంపు మొక్క
యందవు తుదిమొట్టు తెలివికాట పట్టు

జ్ఞానభాగవతాగ్రణి దానవమణి
యజనకున్న కీర్తిసున్న ప్రహ్లాదునెన్న॥

౯ వకుళాభరణము-రూపకము.

ప॥ హరిభక్తుల ప్రహ్లాదుని - సరివారెందైనగలరా॥ హ॥

అ॥ పరికింపగ భూతభావి - వర్తమాన కాలంబుల॥ హ॥

చి॥ సరిగా గుడుచుచునైన - మరియే యవస్థనైన। స్మరించి మాధవు పాదము - మరచు జగం బంతయు॥ హ॥

౧ హరిచింతా పరవశుడై - యతడేడ్చు నొకచోట। హరిభావనారూఢ చిత్తుడై పాడు నొకచోట। హరికిదక్క వేరులే - దని నగు నొకచోట। హరి యను నిధానము గంటి - ననియుబ్బు నొకచోట। హరిహరి యనునొకచోట - నానందాశ్రువు లొల్క। నురుపు[illegible] గన్నుమూసి। యూరకుండు నొక్కచో॥ హ॥

గీ॥ ఇట్టి విష్ణుభక్తి మట్టుమీరగ లోక
మెరుగ లోకవైరి యెత్తినట్లు
తిరుగు సుతుని మనసు దిద్దుటకై యెంచి
కనకకశిపు డతనిగాంచి యనియె॥

౧౦ ధేనుక-త్రిపుట.

ప॥ చదివించెద గురువు నొద్ద। చదువుకోర నాతండ్రి॥ చ॥

అ॥ చదువనివాడు మూఢుడై చెడు। జదువ సదసద్వివేక మొదవు॥ చ॥

చి॥ పదపడి నేగెల్చిన జగముల - వైభవ మొక్కింతయు జూడవు। వదలని మాంద్యముతో నంధుని - వలెలోకమెదో యెరుగవురా॥ చ॥

౧ సాటిబాలుర తోడగూడి - యాటాడవే కోర్కెగోరవు। మేటిశస్త్రాస్త్రములు గల్గిన - చోటముచ్చటకైననుండవు। నీటుగ నలంకరింపు కొనవు - నెరతనమున హాస్యములాడవు। మాటాడవు కలకల నవ్వి - మరివెర్రి వానివలె నుందువురా॥ చ॥

౫॥ గాజుపోలిక .రెట్టిగావించెడి నైజ
మగు తెల్వి దీపంబునంటి విద్య
చెడుగుణంబుల నెల్ల శీఘ్రమె ఖండించి
మంచి గుణాళులు గావించువిద్య
కష్టకాలంబున గడునొంటి పాటున
నుల్లము నోదార్చుచుండు విద్య
విద్య శాశ్వత సత్కీర్తి వెలయజేయు
నిహపరంబుల విద్య తరింపజేయు
విశ్వమంతయు నడిపించు విద్యగాన
విద్య నేర్చుము వేగ నాప్రియతండ్రి॥

మంజరి - ధన్యాసి.

౧ అనిచెండా మర్కులను గురువులకు - నప్పగించెనబ్బాలున్
కనకకశిపుండు సుమహాత్మజంబున - గంజాక్ష భక్తిలోలున్
౨ ప్రహ్లాదుని గురువులు చదివించిరి - గ్రంథంబుల గొన్నిటిని
నాప్రహ్లాదమ్మున సూక్ష్మబుద్ధి యత - డప్పగించెనన్నిటిని
౩ అంతట గొన్నిదినంబులు గడువగ - నసురభర్త మదిలోన
భ్రాంతుండేమి పఠించెనో చూడగ - వలయుననుచు దలపూన
౪ గురువునొద్ద నున్న సుతుబిలిపించి - కోరిక యుప్పొంగులూర
నరుసుగ దొడలందిడుకొని ముద్దిడి - యనియె న్వేడుక మీర॥

౧౧ కోకిలప్రియ - చతురశ్రగతి.

ప॥ ననుగన్నతండ్రి పలుకర - తనయా నాతోడ ॥న॥
అ॥ తనయాలాపము గదా - జనకశ్రుతి భూషణము ॥న॥
చ॥ అనుదినమును సంతోషణము । జనిత శ్రమ సంశోషణము
వినుతొల్లి సలుపు జపఫలమా - ఘనదానవ కుల జలధిశశీ॥ న॥
గీ॥ అనుచు .జెక్కిలి ముద్దిడుకొనుచు గౌగ
లించుచున్ జుంచుదువ్వుచు నెద్దిసీకు

భద్రమై యున్నదిప్పుడు పల్కుమనఁగ
జనకునకు సర్వవేత్తయా తనయుఁడనియె॥

౧౨ షణ్ముఖప్రియ - ఆది

ప॥ వినుదనుజకుల మణీవిశదముఁగ వినిపించెద నాకుఁదోఁచినమంచి ॥వి॥

అ॥ గనుమెల్లదేహధారులకుని - ల్లనుచీకటిపాడు నూతిలోప
లను గూలక మీరుమేమను మతి - భ్రమణంబున భేదబుద్ధిలేక॥

చ॥ అసయంబును సర్వము విష్ణుమయం - బనియాత్మనియందుల్లము జేర్చి
పనమందుండుట మేలని తలచెద - ననుమానముడిగి యాత్మా
రాముతఁ॥ వి॥

గీ॥ అనుచు దనకువిరోధియౌ హరిసమస్త
భూతమయుఁడంచు దిద్భక్తి బొంది యుంట
యెల్లభంగుల మేలను పిల్లవాని
కిట్టులనె హేమకశిపుఁడోకింత నవ్వి॥

౧౩ హేమవతి - రూపకము.

ప॥ ఇట్టిబుద్ధినీకెట్టు - బుట్టెరా నావైరిపట్టి॥

అ॥ చెట్టగామరెవ్వరైన - జెప్పిరా - నీకెతోఁచెన ॥యిట్టి॥

చ॥ కట్టాయాభాగవతులే - కాంతంబున బల్కిరా । బట్టబయలు
పగవాడ - వైకుంఠుని బొగడెదేల॥ ని॥

౧ సురకిన్నరనాగఖే - చరులను సృజించుటయో । గరుడయక్షవిద్యా
ధర - గంధర్వులఁగూల్చుటయో । మరిసిద్ధులగెల్చుటయో-
మానుల బాధించుటయో । హరిగిరియంచు స్గడుమో - హాం
ధుడవై చెడనేలర ॥యి॥

సీ॥ అనుతండ్రి మాటలు విని పురోహితునకు
నిట్లను బ్రహ్లాదుడింపుమీఱ
మోహనిమూలనంబున జేసియెవ్వని
యెడల దత్పరులైన యెరుకగలుగు
పురుషులకున్ దాముబరులను భేదంబు
తెలియబడదొయట్టి దేవుగొల్తు

నజ్ఞుల హతమకన్యులకు స్ఫేద
మరసి సర్వాత్మకుడైనయీశు
జ్ఞానలభ్యునిగన్గొన జాలరైరి
యినుము నూదంటిరాతి చెంతనటుదిరుగు
నాహ్ర్ళాపీ కేశునంటుట కట్లుదైవ
యోగమున జేసి నాచిత్తమొగి భ్రమించు॥

ధర్మవతి - రూపకము

ప॥ హరినివిడిచి నామది త్త - మన్యుల జేరుటెటుల శ్రీ॥ హ॥
అ॥ అరవిందము మానిమదన - మందుదేటి వాలునా శ్రీ ॥హ॥
చ॥ సరిగా మందాకినిలో - స్నానమాడు రాజహంస
బురద నక్కగుంటలోన - మున్గుట కాసించునె॥ శ్రీహ॥
౧॥ మంచియావి మానికోయిల - మరికొనెనెసెంజేరునా
ఘించు వెన్నెల గ్రోలు చకోరము । మంచుగడ్డకోరుకున శ్రీహ॥

మంజరి - ఆరభి

౧ అను ప్రహ్లాదుని ధిక్కరించి యిట్లనె గనకకశిపుతోడ
నొనరబురోహితుడో యసురనాథ - యూరక సరిబడు వాడ
౨ కొడుకుగాడు నీకువీడు రాక్షస - కులమునకున్శత్రుండు
కడు దానవాంతకుండైన హరిక - గాదనక పొగడుచుండు
౩ నీతనయు నేము మంచిశిక్షల - నీతిపరుని జేసెదము
మాతోడబంపు మితని కీబుద్ధి । మరి తొలగద్రోసెదము
౪ అని బాలుని దనవెంట బెట్టుకొని । యుప్పురోహితుడు సెప్పె
ఘనపాఠంబుల నాతనికి గొంత । కాలము నీతులుమప్పె॥

గీ॥ ఇటుల నీతులబోధించి యెట్టకేల
కతనికింగల బుద్ధి త్రిప్పితి నటంచు
నెంతయున్నమ్మి యప్పురోహితుడు సంత
సంబున నాత్మేశ్వరుని సన్నిధికిని.

౧౫ రిషభప్రియ - త్రిపుట.

ప॥ ముందరికిఁద్రోసె దండ్రికి మ్రొక్కుమని ప్రహ్లాదుని॥ ముం॥

అ॥ అందముగ దనతల్లిచేత నలంకృతుడై యున్నవాని॥ ముం॥

చ॥ డెందంబున నగ్గడునకు హా । రి దలంచి మైమరచువాని । పొందుగాను విష్ణుభక్తియే । పురుషాకృతిగ నున్నవాని॥ ముం॥

౨ జనని గర్భముజొచ్చిన మొదలు । శౌరిధ్యానము గల్గువాని । సనసి తనలో విష్ణుమయముగ నెల్లజగముం జూచువాని । వినయకారుణ్యా వివేకలక్షణాదిగుణముల కాటపట్టై । యినవాని బుధలోకమాన్యుని నేపున దనశిష్యుడగువాని॥ ముం॥

గీ॥ ఇట్లు ప్రహ్లాదు నవ్వురోహితుడు హేమ
కశిపునకు మ్రొక్కజేసి యింకను బరీక్ష
జేసికొమ్మన దండ్రి యచ్చెరుతవాని
దొడలయందుంచి ముద్దిడి నుడివె నిట్లు.

౧౬ లతాంగి - ఖండగతి.

ప॥ నాకద్భుతంబయ్యె । నాతండ్రి చూడగను॥ నా॥

అ॥ నీకింత కాలంబు । నేర్పెనది నీగురువు॥ నా॥

చ॥ ప్రాకటముగ నేర్చిన । పద్యంబొకటి చదివి । సాకల్యముగా వి । స్పష్టార్థము నుడువుము॥ నా॥

౧ నిన్ను మెచ్చరు చదువ నీతోడిబాలకులు । అన్నిటి సమర్థులుగ । దానీశుల । నెన్నకు నీతికాగాని యీవుందువాయంచుఁ । గన్నారగ ననుగొన । నున్నాడ న్నాన్నా॥ నా॥

క॥ అని మచ్చికతో గురులన్
గొనగోళ్లన్ దువ్వి ముద్దుగొను చెంతయు వే
డ్క నడిగినన్ ప్రహ్లాదుడు
వినుపించెను దండ్రికిట్లు వినయముతోడన్.

వాచస్పతి - త్రిపుట.

ప॥ ఎల్లచదువులలోని మర్మము । నేజెప్పెదను వినుము తండ్రి॥ ఎ॥

అ॥ కల్లగాందక్షలశాస్త్రమ్ములు । గలవు పెక్కులవన్ని యే॥ ఎ॥

మి॥ ఎల్లవుకున్నఖ్యము మొదలుగ। నిలదొమ్మిది భక్తివిధమ్ముల। నల్లహరిన్ గొలువ భద్రం। బనెద మనోవాక్కాయంబుల॥ నె॥

౧ చెలగు వెన్నెల గ్రుడ్డివానికి - చెవిటివానికి శంఖారావము। వెలయు చదువులు మూగివానికి। వెలదుల నతినపుంసకునకు। చెలిమి కృతఘ్నునియెడ హవ్యంబులు భస్మరాసియందున। వలె వ్యర్థంబయ్యెడు శ్రీహరి। భక్తిలేనివారల బ్రతుకుల॥ వె॥

చ॥ హరికి సమస్తకర్మములు నర్పణసేయకయున్నవాడు శ్రీ
హరి కథబల్కువాని దనయయ్యాగ నెంచనివాడు ఘోరదు
ర్భర భవవార్ధి దాటు టెటు వానికి మోక్షము గల్గుటెట్లు పె
క్కరయగ నేల శాస్త్రము లహో హరిభక్తియె తండ్రి మేలగున్.

గీ॥ ఇట్లు శ్రీహరిభక్తి నుతించి తనదు
బుత్రుత పల్కెడు పలుకులు ములుకు లట్ల.
చిత్తమున నాట హేమకశిపుడు మండి
పడి పురోహితు జూచి యిబ్భంగి ననియె.

౧౫ నటభైరవి - ఖండగతి.

ప॥ ఔర మోసముజేసి - తాహా పురోహితుడా॥ యౌర॥

అ॥ వైరిభక్తిన్మప్పి। బాలకుని జెరచితివా॥ యౌర॥

మి॥ సారముగా నీతులు। జదివించక వీనికి భోరున హరికథలన్। బోధించితె ఛీఛీ॥ యౌర॥

౧ అరయ స్వామిద్రోహ। మాచరించితి వీవు। ధరణి సురమాత్రుడవు। తథ్యముగ విప్రుడవె। పరగ నధర్మంబున। వర్తించెడి మంత్రికి దురితంబగు రోగము। మురికి వానికింబలె॥ ఔర॥

క॥ ఇటు విలయ కాల రుద్రుని।
యటులన్ క్రోధోగ్ర మూర్తియై దనుజుండా
భటటి బల్క బురోహితుడు
గటకట బడియిట్టులనియె గడువినయముతోన్॥

౧౬ ఖరహరప్రియ—రూపకము.

ప॥ తప్పులేదు మావలన దైత్య చంద్రమా వినుమ॥ త॥

అ॥ చప్పిన మాపై నేరము । స్థాపించకు కోపించకు ॥ఠ॥

చ॥ ఎప్పుడు నీసొమ్మేతిని । యిట్టిబుద్ధి చెప్పిదమా । యిప్పుపసికిది నైజం । బింతయు నిజమోయప్పా ॥త॥

౧ అరయనీపురోహితుల । మదియుగాకభాగేఁపులము । ధరణీనన్పోష్యప్రతులము । తలప నీకుశత్రులమా । కరప మితనికిట్టిబుద్ధి । మరి యెవరున్నెప్పలేదు । హరిభక్తి స్వభావమితని । కద్దుము నీనేయుఁజాలది ॥త॥

సీ॥ ఇటుల బల్కెడు నప్పురోహితుని యెడల
దప్పులేకుంట పరికించి తగదలంచి
సంశయాద్భుత కోపముల్పొందడింప
దలను బరికించి యిట్లనె దనయుతోడ ॥

ఆభోగి—రూపకము.

ప॥ నీకు గురువు చెప్పనట్టి - నీతియెట్లువచ్చెరా॥ నీ॥

అ॥ వాకొను మరి యెవరు చెప్పిరో । వారి పేరు పుత్రకా॥ నీ॥

చ॥ ప్రాకటముగ వీరదనుజ । వంశజుండ వయ్యునీవు । వైకుంఠుని బాగడనేల । బనికి రానివాడ వగుచు॥ నీ॥

క॥ అని ధిక్కరించు తండ్రిన్
గని ప్రహ్లాదుండు పిన్న నవ్వొలయుంగన్
ఘనవిష్ణుభక్తి ధైర్యము
బెనగొన నపుడిట్లు పల్కె వినయము తోడన్ ॥

మోహన—రూపకము.

ప॥ దొరుకునె హరిభక్తి । బొంది । తోడనే పుట్టకున్న । సురవైరీ వినుము తండ్రి । చొప్పెరిగించెదను నీకు ॥దొ॥

అ॥ అరయ గృహవ్రతులై విమ - యాసక్తిసంధులై । సరిచర్విత చర్వణముగ । జచ్చుచు బుట్టెడు వారికి ॥దొ॥

చ॥ గురులు౯ జెప్పిన నైనం । బదపడితమయిచ్చనైన । మరియేఘియించినైన । నరణ్యమున కేగినైన ॥దొ॥

౧ భళిర ౹ గ్రుడ్డివానినూత ౹ బట్టుకొన్న ౹ గ్రుడ్డివాడు ౹ తలవ నభీష్ట స్థానంబు ౹ చాచేరగ లేని యట్లు ౹ బలుకర్మ నిబద్ధులైన వార లెరుకతోడ విష్ణు ౹ గలియరుకించనులోని - ష్కామకులైన భక్తులవలె ॥దొ॥

౨ తనర శోధింపగాబడి ౹ యెను సమస్త శాస్త్రములను ౹ వినువెయ్యేటికిగాధలు ౹ విష్ణుభక్తి నావలేక ౹ పనివడి దుర్మేధస్సుని ౹ పారము ముట్టగవచ్చునె ౹ ఘనక్రోధలోభ మోహా ౹ కారణ సంసారాంబుధి ॥దొ॥

గీ॥ అనుచు బ్రహ్లాదు డతి ధైర్యమునను విష్ణు
భక్తి తత్పరుడై యిట్లు బల్క నోర్వ
జాలక హిరణ్య కశిపుడబ్బాలు దొడల
నుంచి దిగద్రోసి మంత్రులనుగనియిట్లనె ॥

సూర్యకాంతము — త్రిపుట.

ప॥ వింటిరా యీపితృద్రోహి ౹ పేడంబులు మీరెల్ల॥ వి॥

అ॥ బంటు భంగి బినతండ్రిన్ జంపిన ౹ పంది నెట్లునుతించుచుండెనో॥ వి॥

చ॥ కంటిరె నాశత్రుపుత్రునకుజ ౹ గడువైరియని యెంచక యీతుంటరి హరి భక్తి మరిగినా ౹ తోటగగొని చావబూనె నకటా ॥వి॥

౧ కొంచెమైన భయంబులేక౹ కుక్రరుడు తనతండ్రినైన నన్౹ వంచించి యిటుల నాపగ ౹ వాని న్వర్ణించుచుండె మంచి తనమున బోధించినన్ ౹ మానక పంతము బట్టెను నా౹ కెంచగబుత్రరూపమున జ ౹ న్మించెన్ దుర్భర వ్యాధి యహహా ॥వి॥

౨ అవయవంబుల నెముక గుళ్ళిన యవయవము దెగగోసి మిగిలిన యవయవము రక్షించు వైద్యుని యట్లునే వీని ౹ నవినీతుగుల ద్రోహు నధము ౹ హరిపక్షపాతి జంపించి ౹ ప్రవిమలంబు గావించెద మద్వంశము ౹ వీరవ్రత విఖ్యాతిన్ ॥వి॥

క॥ అని యిటుల హేమకశిపుం
డనూన హరిచింత నామృతా స్వాదున్ ప

జనమోదుల్ ప్రహ్లాదున్
మనుమాడగ బనిచెనపుడు నుష్టాసురులల్॥

శా॥ ఛాయోపాశమలాధి నాథ శితరశ్మాలోల మందేహాద్రై
ధేయాణ్ణా దవానలావిబుధ ముక్తిస్థాన సర్వామగ
ధ్యేయాపంశతిగేయ వేదమయ భూతేశా సత్యసంచారప్రా
తేయాద్రి ప్రకటోదయా యరసవల్లి సూర్యనారాయణా॥

పంచచామరము॥ సరోజమిత్ర లోకనేత్ర సాధుసౌఖ్యదాయకా
స్ఫురచ్చరిత్రి సత్యపాత్రభూరిదేవనాయకా
చరాచరాది కారణాయ సాధ్యలోగ మగణా
అరిష్టగర్వ తస్కరా సదార్సవల్లి భాస్కరా॥

సీ॥ చిత్రగింపును హేమకశిపుడు తనదు
బాలుడా రక్కసులచేత బలువిధముల
నైన జావక యుండుట కద్భుతంబు
జెందితనలోన దానిట్లు చింతజేసె॥

చక్రవాకము-త్రిశగతి.

ప॥ కొంచెమైన జావడి - కర్కురదేమి హేతువా॥ కొం॥
అ॥ అంచిత తేజమ్మునదా । నంతరంతకు స్మిరెడు॥ కొం॥
చ॥ ఎంపి సముద్రంబున ముం । పించితిదావాగ్నింగా । ల్పించితి గ్రోలిం
చితి కీష మేఘంగుల ద్రొక్కించితి॥ కొం॥
౧ అరిసెల్లియ బోధజీవ । నౌషధంబు లెవ్వియైన । దరుగడు తేజో
బలములు బైన్య మొకింతయు బొందడు । వెరువడు దిక్కుల బారడు।
మరికంటన్నది వెట్టడు । జొరడు శరణుతల్లికైన । నెరుగడు తన
దేహమైన కొం॥
౨ పలుమరు నేజేయుబాధ । పరులతోడ దెలుపుకొనడు । తలపగ నా
యాగ్రహంబు । తనకనుగ్రహముగ నెంచు । కలుగడు నెత్తురు
మేనన్ । గందదు నొప్పియు దోచదు । భళిభళి యిచ్చిరుతనిదివ్య
ప్రభావమేమొ తెలియు॥ కొం॥

గీ॥ పోల్చగా వీడు దివ్య తపోబలుండు
గానజంపనసాధ్యుండు వీనితోడి
వైరమున జేసినాకు దప్పదు మృతియని
వెత బడు సురారికి బుహోహితుడిటులనె॥

మంజరి- రేగుప్తి.

౧ అకట యిట్లుజాలి దూలవలెనా । యసుర నాయకానీవు । సకలదిగీశ వ్రాతంబునొక్క । క్షణమున జయించినావు॥
౨ వీడనగనెంత లోకంబులోన । వీడుముదిరినకొలది । వీడున్దనసహజ వక్రబుద్ధిన్ । వీడుగురు సేవనంది॥
౩ శుక్రాచార్యులు వచ్చునందాక । చూడు వీనిచేమనక । శక్రద్వేషణ బుద్ధి వీనికిన్ । నలుపు నాతండు గనుక॥
౪ చింతిల్లకుమని పురోహితుండున్ । శీఘ్రంబుగ బ్రహ్లాదున్ । అంతరంగమున్ బ్రదిప్ప వెంటగొని । యరిగె హరికథామోదున్॥

గీ॥ అంతనొకనాడు నొజ్జలు చెంతలేని
వేళ నాటలకున్దన్ను బిల్చుతోడి
బాలకుల గుంపుగూడిన యవ్వారితోడ
నలరి ప్రహ్లాదు డిటులుపన్యాసమిచ్చె॥

నవరోజు - ఆది.

ప॥ వినుడీ మీకొక మంచిచెప్పెదను - విశదముగ నేస్తులార॥ వి॥
అ॥ మనకుదగిన చదువు చెప్పనొజ్జలు మనల మోసపుచ్చుచుండెగాన॥ వి॥
చ॥ గనుచుంటిరె మనవంటి బాలకులు । దినదిన మెటుకొందరు చచ్చెదరో గనుక నెరిగింతు సత్యమౌదారి । ఘనశాస్త్రింబుల సారముదీసి॥ వి॥
౧ ధరమానుష జన్మంబు దుస్తరము । మరి పురుషుడౌట దుర్ఘటము। అరయ వాని కాయువు నూరబ్దము । లందునిద్రచే సగముచెడున్ బరికింపగ దక్కినసగమందున । బాల్యము గడచినపిమ్మటను । గరమును యౌవన కౌమారవార్ధక । క్రములను దశలుమిగులనరుడు। విరక్తిదెలియ స్వీయపరకీయ । భిన్నభావాంధకారమున । సరిగా స్వకీయకమణమునకన్ గో। సన కాయు పుర్వాచ్ఛందమున్ । [illegible]వెరుగక

చిక్కిబడక గృహమున । దృఢమోహపాశబద్ధుండై । వరకళత్ర పుత్ర మిత్రబాంధవ । వశుడై తుదమూఢుడై చెడక । గురుసౌఖ్యంబులు స్వప్నములట్టుల । గోరకవచ్చును గాన వృధా । సరిపుచ్చక ప్రయాసమున నాయువు । జవ్వనమున నే మేలొందనుచున్ । బరమభాగవత ధర్మంబులనను । సరించి జీవించువరకు శ్రీ హరిస్మరణ సేయుచానందమున । దరించవలె సంసారంబుక ॥

సీ॥ హరియన నెవడని యడుగ రేనియకంటె
మిక్కుకారణమున్న భూతములకు
ఆకాశమట్లు సంకటవిండియు
దానద్దియుంగాక తనరుచుండు
కల్లనిక్కంబు గావించు నాతండు
నున్నకు విలువను బన్నునట్లు
అతనికి వేరైనదదియె శూన్యము దాని
నే మాయయని మనమెరుగవలయు
పెక్కులేల యెల్లవేదాంతసారంబు
తేటతెల్లము గను తెలియబతుక
నద్దినలవో యదియె యీశ్వరతత్వంబు
వద్దిలేవో యదియె యీజగంబు॥

క॥ కలిమిగలవాని లేమిని
గలవాడెటు లాశ్రయించి కలిమిదెలుపునో
లేమియును లేని జగంబది
మొలయ స్వర్ణము నొద్ద నున్నటుతోచుక॥

ఆఠాణా - త్రిశ్రగతి.

ప॥ హరిపదములనలేని జగం । బదియున్నటుతోచు శ్రీ ॥హ॥

అ॥ పరమభాగవతులు కాక । భ్రష్టులైన వారికెల్ల ॥హ॥

చ॥ అనయంగ సర్వభూతద । యయు నిష్కాపట్యంబును । బరమేశ్వర భక్తిలేక - భ్రమమోహ హేతులగు వారికి ॥హ॥

౧ సరి స్వప్నజాగరములు సమములనుచు దెలియలేక ॥ అరయ [illegible] । జ్ఞాన విజ్ఞానొల్లబోక । ధరనాశా భంగములగు ।

తరుణీ తను భోగములను । మరిగి చచ్చి పుట్టిమరల । పూయంబడు నజ్ఞానులకు ॥హ॥

గీ॥ స్వప్నజాగ్రత్సుషుప్తుల సాక్షియైన
వాడె పరమాత్ముడనంగ శ్రీహరియనంగ
వానిమహిమనుదోచు నీ లేనిజగము
గానవానిని ధ్యానింపగల్గు ముక్తి॥

మలయమారుతము - త్రిశ్రగతి.

ప॥ నిక్కపుభక్తికిలోబడు నీలవర్ణుడెన్న ॥
అ॥ తక్కిన వ్రతక్రతు నిష్ఠలజిక్కబోవడన్న ॥ని॥
చ॥ ఎక్కడివారలకైన మరేహాపులవారికైన । నెక్కువవారలకైనన్ దక్కువవారలకైనన్ ॥ని॥

౧ హరిమయము సమస్తజగం । బని సమదృష్టిగ గొల్చి । అరయనఖిల భూతకోటి । యందనయము దయసల్పి । సరిగానసత్యంబాడి । సాధులతో జట్టుకూడి । నిరతంబానందాశ్రుల । నరుందుపులకించి చేయు॥ని॥

మ॥ అనయంబున్ హరికేశవా సకలకర్తా సర్వలోకేశ్వరా
వనజాక్షా పరమాత్మ భూతదయ గోపాలాకృష్ణ నారాయణా
ఘనసంసార పయోధిమ్మున్గిన మమున్గాపాడి విజ్ఞానమి
మ్మని నిష్కామత ప్రాణమున్నవరకు న్ప్రార్థించుడీ దేవునిన్॥

శ్రీరాగము - చతురశ్రగతి.

ప॥ హరిని భజింతమన్యంబుత్యజింతము । తరింత మీజన్మము । మిత్రులారా ॥హ॥
అ॥ నిరతము శాంతము । గురువుగ నెంతము । భరింతము దీనుల । నజ్ఞానుల ॥హ॥
చ॥ అరిషడ్వర్గంబులను జయింత । మనవరతము సత్యంబె వచింతము । గురుతుగ విశ్వాసంబె స్మరింతము । మరిసూరి సాధువుల సహవసరింతము ॥హ॥

౧ నలువురకును దయను సర్వప్రాణులయెడ నిలుపుదము మైత్రినిమ్మ-
[illegible] । చేరి భాగవత సేవలు సేత మలపరకాంత మనమ్మగ
[illegible] । [illegible] దిగద్రోతము । సలలితముగు
మోక్షఫలము [illegible]॥ హ॥

మంజరి - బిలహరి.

౧ అని ప్రహ్లాదుడు బోధింపగవిని । యసురార్భకులు చెలంగి । వినిసంతోష
పడి చేసిరి చేష్టల । వివరింపగ [illegible]॥
౨ ఉప్పొంగ [illegible] హరి హరి హరి యని । చప్పట్లొక్కడు చరచు
ఒప్పుగ విష్ణునామ [illegible] యొక్కడు బిగ్గరనరచు।
౩ హరికథ [illegible] । కరుగ గానమను నొకడు
హరిభక్తి [illegible] । యగ్గు[illegible] నొకడు।
౪ శ్రీప్రహ్లాదు[illegible] దైవంబును వేరొకడు
[illegible] దొర్లుచుండు వేరొకడు॥

శా॥ [illegible] జేసి
నట్టి ప్రహ్లాదు [illegible] దైత్యభర్తకులను
విష్ణుభక్తుల [illegible] విధము గురువు
[illegible] జరుగనికటు॥

[illegible] చతురశ్రగతి.

ప॥ [illegible] । నీకేటికి నామొల ॥వె॥
అ॥ [illegible] । నరిగా [illegible]ల్లోకము లందైన ॥వె॥
చ॥ [illegible] । నరగజోదు కరుపలిపడి తో
డనే । [illegible] ప్రాణుల । బోరిగోనందు నాసెలవు
దప్పి [illegible]।
౧ [illegible] విష్ణుండే [illegible] । చెప్పెదాని నోర్వెప్పిగా
[illegible]నంటి [illegible]నివాడు వేల్పులనేజంపనెటులాయె

కడున్నితోడి బాలకులకు మో । క్షమంగాన బుట్టించి విష్ణునిబో
గడి కులాచారముల్ జెగనునిన్ను । గడుదురాత్ము జంపబున్యాయముగు॥ వె॥

గీ॥ ఇట్లు ప్రళయ రుద్రుని పగిన దనకెద్ది
దిక్కెయెద్ది బలము తెలుపుమంచు
జంపబూను తండ్రి సన్నిధిఁ బ్రహ్లాదు
డనియె నిటుల జిరునవలగుచుండ॥

౨౩ భవప్రియ-చతురశ్రగతి.

ప॥ తెలియు మాతండ్రీ యెల్ల। దిక్కులకు దిక్కైనవాడె నా దిక్కు ॥తె॥

అ॥ బలులకు దుర్బలులకును నీకు । బలమెవ్వండో జగతికి వాడే బలము
నాకు॥ తె॥

చ॥ చెలగునాడు కాలరూపంబునఁ । గలవిశేషములగుణాశ్రయుం
డై । మెలగు నావిభుడు జగములకాధారుడై । మించులీల సృష్ట్యాది
క్రియల॥ తె॥

౧ సరిగాచిత్తంబు నేనుంచుచు । మరిచిత్తంబు కంటె వైరి జగమందు గలడె
పరువడి లోకములెల్ల జయించిన । ప్రభువ నిన్ను ...బుల నోర్చలేవు
అరిషడ్వర్గంబుల దెగఁగోసి । హరిభక్తుడవై ముక్తిగొనుము॥ తె॥

గీ॥ అనుచు హరిభక్తి మగ్నుడై యఖిలఘాతి
సమత బరిగెడు ప్రహ్లాదు శాంతవాదు
సాధునమ్మోదు నిక్షేప జలపదలచి
హేమకశిపుడత్యుగ్రుడై యిట్లనియె॥

సువర్ణాంగి-చతురశ్రగతి.

ప॥ ఘోరదుర్మతి చంపినజచ్చెద । నని తెంపు చేసెదేల ఘో॥

అ॥ ఈరేడు జగములకు । నీకొండనేనైతి । నేరెంచు నాకన్న । శూరు
లెవ్వ॥ ఘోర॥

చ॥ వీరుండగు నాతమ్ముని జంపిన । కారణమున జగమంతయు నెరుక
తి । నేరూపున నెటనుండెడె వాడు నీ । నా కాయుధములతో నిన్ను
గూల్తు॥ ఘో॥

క॥ అనిధిక్కరించు తండ్రికి
ఘనభూతి నముండు మోక్షకాంతా ప్రియుడున్
వనజాక్షు భక్తచంద్రుం
డనెనిటు ప్రహ్లాదుడంచితామోదమునన్॥

౨౫ నామనారాయణి-రూపకము.

ప॥ వెదకనేల నాతండ్రి । విష్ణుడు లేని స్థలమేది ॥వె॥
అ॥ పదపడి భూమినభః । పాతాళముల౦దున॥ వె॥
చ॥ జలధిన్ గాలిన్ దిశలన్ । వెలుగున్ రేయిన్ బవళ్ళ । నలరుసన్నిలో
నాలో । నఖిలజగన్మయుడాహరి॥ వె॥

మంజరి-చతురశ్రగతి.

౧ అనుప్రహ్లాదుని ధిక్కరించి యక్కనకకశిపుడాలోన
చెనటీహరియెందున లేడని నే । జెప్పగ వినవలెగాన।
౨ అగుపడ గలవె చక్రి౦గిక్కృారి నీ స్తంభమునందు
అగపడకున్న నటుజూపవేని । నీప్రాణంబుల నేగొందు।
౩ అనబాలుడు బ్రహ్మమొదలు తృణప । ర్యంతము నిండిన శౌరి
కనబడుట నీకుచోద్యమె యీపెను । కంబమందున మురారి।
౪ తప్పకండ నేడు చూడనగు బ్ర । త్యక్షత నాహరి మనకు
విప్పగనననర చేకొంగంబను । త్రేయు హేమకశిపునకు॥

సారంగ - రూపకము.

ప॥ నరకేసరియైపొడమె । నారాయణుడాకంబమున॥ న॥
అ॥ చరాచరేశుడు ప్రళయ । చండమారుతాండు వగిది॥ న॥
చ॥ సురలు పూలుకురియ న । చ్చరలు నాట్యమాడగిం
కరుడై ప్రహ్లాదుగావ । గనకకశిపుజంపిపోవ॥ న॥
సీ॥ గంభీర భీకర గర్జారవంబున
బ్రహ్మాండ భాండ కర్పరమువగుల
చటులసటాచ్ఛటాచలన సంజాత
ప్రచండ వాతాహతిన్ గొండలెగయ

కాలానలా భీల కీలాభ జిహ్వా ప్ర
భావళిన్ జగమెల్ల జేవురింప
తరుణేందు భాసుర దంష్ట్రనఖచ్ఛాయ
లలమిదిక్కులకు వెన్నెలలుగాయ
కరములురముఁ శిరముసింగంబు మాడ్కి
నాభికిన్ గ్రిందిభాగము నరునిపోల్కి
నలర నరసింహ రూపున నవతరించె
నాశ్రితపరాయణుండు నారాయణుండు॥

గీ. అట్టుల నరసింహమూర్తియై యవతరించి
తనసుతుని గరుణ దను రౌద్రమ్ముతోడ
గనుచునుండిన హరికినిట్లనియె దేవ
తారి యద్భుత వీరభయానకము గ॥

౨౮ మేచకల్యాణి - ఖండగతి

ప॥ హాయిదిగో నారద । కైతివిప్పుడు విందు॥ హా॥
నాయనుజనింబంది । వైయడంచినదొంగ ॥హా॥

అ॥ మాయివై నాసుతుని । మాటనిలపెట్టుటకు నాయెదుట బడితివా
నారాయణా॥ హా॥

చ॥ ఈయాకృతితోన । న్నే బెదరించెదవా । నీయుబ్బడగించెద
నేభారకనిల్వుము ॥హా॥

మంజరి - శ్రీరాగము.

౧ అని కనక కశిపుఁడాగ్రహంబునన్ । ఘనగదతో బిట్టేయన్
త్రృణీకరించుచు మనుజసింహంబు దెబ్బనవానిన్ డాయన్
౨ జేరిగరుడుండు సర్పముఁబట్టు । చెలువున లోకువజేసి
యూరువుపొందశి వానిగుండియల్ । జీర్రిపేవులందీసి
౩ తన కంఠహారముఁ లుగ గావించి । తక్కువై తేయసేనన్
ఘనచక్ర నిహారమున భరిమార్చి । గద్దియపై సభలోన్

౮ రౌద్రంబుగ గూర్చున్న నరహరిన్ । బ్రసన్ను సేయగ లేక
రుద్రాద్యమరులు లక్ష్మియు శంకా - రుద్ధులై యుండ వీక॥
సీ॥ అజుడు ప్రహ్లాదునకు నిట్లు లోనయ్యె
చూచితే యీ యెల్లసురలకైన
నలరమా దేవికైన భయంకరుడై
రౌద్రముగను నారాయణుండు
తేరిచూడగ రాక తీక్ష్ణదృష్టిం గొన్న
వాడు గావున నీప్రభుకి మొరయ
శాంతుని గావింప జనుము బాలక యు
న్నంత నా సమయాన హరిచెంత జేరి
వందనము సేయు నరహరి నాని నప్రభు
చల్లగా జూచి శుభదాయక హస్తమున నిమురు
తనువు పులకించి గద్గదికను జెలంగి
పారితోషించె నతండు మోదాశ్రులెసగ॥

౨౮ గమకక్రియ - రూపకము.

ప॥ దేవసంశ్రితపావనా । బ్రోవు పతితపావన ॥దే॥
అ॥ కేవలసత్యానందక । యా విబుధజనగేయ ॥దే॥
చ॥ నీవే సగుణుండవు మరి నీవే నిర్గుణుండవు రా
నీవన్నియుగా వాదువు । నీ తత్వం బెరుగ దరమె॥ దే॥
౧ నినునుతింపలేక చతుర్ముఖాది దివిజులూరకుండు గని యుజ్జ్వలంగ డింప
కడగుపిల్ల కాపుటకో పద్మాక్ష సేయనుకొంటి । బరకంతయు సిగ్గులేక
నను నేటు గన్నింతువో యా । నాధానాధ పరమాత్మ॥ దే॥

దండకము.

జయజయ సర్వజ్ఞ సర్వేశ సర్వాంతరాత్మా జగత్సృష్టిసంస్థాపనోత్పాటనాద్యక్రియాలోల విశ్వప్రధానా సదాసాక్షిభూతా నిరాకారకూటస్థవిశ్వస్వరూపా తురీయా యవేద్యా ప్రభూ సచ్చిదానంద తేజో

మాయా నిర్వికల్ప నిత్య ముక్త స్వబుద్ధాత్మ తత్త్వ పరబ్రహ్మ నీయొక్క సంతు
ష్టికై [illegible] దోస్సర సౌందర్యము స్వరూపంబు బారుపంబుగ్
బ్రతాపంబు [illegible] జపంబుగ దపంబున్
మహిమ [illegible] భక్తసేవసుంగ బోకున్న
[illegible] సత్త్వానుసా
[illegible] నిన్నున్
భక్తి [illegible] నన్సస్ను తింతు
[illegible] ముక్తి
[illegible] నీసరోజాసనాదుల్
భయంబంకుచున్నారు నీకోప [illegible] నీసుంద రాకారముల్
మంగళా [illegible] క్రూర సర్పంబు
[illegible] సార్థకంబయ్యె నీరాక
[illegible] బాహాం నిర్మ
లాత్మ [illegible] ఖ్యాన
దంష్ట్రా [illegible] ఘోరంబు కాలాగ్ని
కుండాభ నేత్రంబు [illegible] దుర్వారసం
సారదావాగ్ని [illegible] దేవ నానావిధా
[illegible] దేహ
[illegible] సౌఖ్యంబు
నీవై భవంబు [illegible] చందంబు
నెన్నంగ [illegible] లేక
[illegible] మా
నవుం డిప్పుడయ్యె [illegible] న్మరెవ్వారికి
[illegible] తాహా దయాసాగరా
నీదు వాత్సల్య [illegible] లన్నీవు
[illegible] గావింతువో
యన్న [illegible] చిత్తంబు
[illegible] బ్రం
దముం జూడగా [illegible] జూడ లేవెంత [illegible]

దు ర్భాషలాలించు కర్ణంబులు నీ కథాజాలమాలించ వి స్తీరుగా నింద్రియా ర్థముక్తి తుచ్ఛసౌఖ్యంబులన్ బొర్లుచు న్నిన్ను సేవింపగాలేని మూఢాత్ము లంజూచి శోకింతునే ప్రాజ్ఞులౌవారు నిన్నాత్మలో దారువందగ్నిచందంబు గన్గొందురో యీశ నీభక్తి నాకెప్పుడున్ గల్గజేయుంగదే కృష్ణ నారా యణా వాసుదేవా ముకుందా నమస్తే నమస్తే నమస్తే నమః.

క॥ అని వినుతిసేయు ప్రహ్లా
దునిభక్తికి సంతసించి తోయజనయనుం
డనఘా యిచ్చెద నీకో
ర్కెను దెలుపుమన నిటులత్తరి న్బాలుడనెన్.

కేదార - రూపకము.

ప॥ నను శోధించగ నేల । నారాయణ జగదీశ్వర॥
అ॥ నిఖిలకోరికలెల్ల మాని నేగొల్చుట నీవెరిగియు॥ న॥
చ॥ ఘనసంసృతి బీజంబౌ । కామము బహుదుఃఖాకర । మును నీభక్తి కడ్డనుచు మోక్షాసక్తి న్బొందిన॥ న॥
౧ ఎలమి నశించు నిహవిభవ । ములదెలియుక భృత్యజనము । గొలువ వారి కీడుదురు । కోర్కెలు కార్యపరులు ప్రభువులు భళి నాకుం గోర్కెలేదు । ప్రయోజనము నీకు లేదు । పొలపుగ గామ మువృద్ధిం । బొందని వరముదయసేయుమా॥ న॥
వ॥ అనిమనవి సేయు ప్రహ్లా । దుని విజ్ఞానమునకు పరితోషంబై యు । ట్లనియె న్నంశ్రిత హరి । చందనుడౌ నారాయణుండు దయుచిప్ప రెత్తన్॥

హిందుస్తాని భైరవి—చతురశ్రగతి.

ప॥ మేలు మేలు నిన్నేలిన । మేటివిజ్ఞాని కలడె । చాలసంతసించినాను । బాలుడ ప్రహ్లాద ।
అ॥ ఏపుమింక నాభక్తుల । కెల్ల నిదర్శనమైతివి । హాళిమీరగా వల పెనే యన్నియేండ్లు నీరాజ్యము॥ మే॥

౧ మరియును నీసంశ్రితి నాదేహా । మరణానమునబుణ్యలోకమరిగినావు చింత దకి-హోయిగానుండు మీమీద । కరము నిహాంబనుభవించి । కడపట నాచెంగట నీవరయగ నీబాలరూపమందె । స్థిరంబుగ నుండువు॥ మే॥

ద్వి॥ అని వరంబులనిచ్చి హరియేగెనంత
వనజాసనుడు వచ్చి ప్రహ్లాదునకును
బట్టాభిషేకంబు బాగుగా జేసి
నెట్టన సురలతో నెలవులజేరె
ఘనభక్తి ప్రహ్లాదుకథ విన్నవారల
ఘనముగా శాశ్వతాహ్లాద మందెదరు
హరిభక్తి వృద్ధికియ్యది రచించితిని
ధరను నారాయణ దాసుడ న్నేను ॥

క॥ సకల జగద్బంధుండ ది
నకరా సత్య స్వరూప నళినప్రియుడా
ప్రకటారోగ్య కరుడనే
వకజన మందార యరసవల్లీనూరా॥

తోటకము॥ కరుణాకర సంశ్రిత కష్టహరా
అరిభీకర సత్యవిహార పరా
సురవంద్య చరాచర సూత్రధరా
స్థిర మోక్షసుఖంకర తీక్ష్ణకరా॥

సురట—ఖండగతి

ప॥ మంగళము సూర్య జయమంగళ మహార్య॥
అ॥ మంగళము నీకుసురమాని తౌదార్య॥
చ॥ సంగీతవినోల । సకలజగత్పాలా । సంగతబుతవత్మా । శాశ్వత పరమాత్మా॥ మం॥

౧ భూరిలోకదీపత్రిమూర్తి స్వరూప । ఘోరభవతాపమణిమండలకలాపా । సారారసవల్లి సంప్రాప్త నివాసా । నారాయణదాసానంద కరవిలాసా॥ మం॥

— * సంపూర్ణము * —

